# పత్తిపాటి రమేష్ నాయుడు గారు, తెలుగు అధ్యాపకుల సంఘం గౌరవ అధ్యక్షులు, తెలుగు అధ్యాపకులు, MPPS దామలచెరువు, Andhra Pradesh



పత్తిపాటి రమేష్ నాయుడు గారు కుక్కల పల్లె గ్రామం, పాకాల మండలం , ఉమ్మడి చిత్తూరు జిల్లా లో 19 నవంబర్ 1968 న జన్మించారు. వారి తల్లిదండ్రులు శ్రీ పత్తిపాటి రామచంద్ర నాయుడు మారియు శ్రీమతి పత్తిపాటి పద్మావతమ్మ,. వారు 1986-89 శ్రీ గోవిందరాజస్వామి ఆర్ట్స్ కాలేజ్ తిరుపతి లో BA ఆంగ్ల మాధ్యమంలో చేసి, 1992-94లో శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం నుండి MA పూర్తి చేశారు. వారు అధ్యాపక వృత్తి ని చేపట్టడానికి మరియు పరిపూర్ణతకు , BEd లో చేరి , 1990 91లో పూర్తి చేశారు. మూడు విద్యార్హత MA అర్థశాస్త్రము MA రాజనీతి శాస్త్రము MA ఆంగ్లము (MKU)మరియు బి.ఎడ్ MA పట్టాలు పుచ్చుకుని , 2000 సంవత్సరం లో సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులుగా చేరారు.

1990- 91లో అక్షరాస్యత ఉద్యమంలో చురుకుగా పాల్గొనడం ప్రేరక్ , నోడల్ ప్రేరక్ గా పనిచేయడం. రాష్ట్రీయ సేవా సమితి అనియత విద్య NFE ప్రాజెక్టు అధికారిగా పనిచేయడం. ప్రైవేట్ పాఠశాల మరియు కళాశాలల్లో ఉపాధ్యాయుడిగా లెక్చరర్ గా పనిచేయడం జరిగింది. తిరుపతిలో శ్రీ గోవిందరాజస్వామి ఆర్ట్స్ కళాశాలలో బి.ఏ చదువుచున్నప్పుడు జాతీయ సేవా పథకం ద్వారా ఢిల్లీ రిపబ్లిక్ డే పెరేడ్ లో పాల్గొనడం జరిగింది.

1997 లో జన్మభూమి కార్యక్రమంలో మండల స్థాయిలో మూడు పతకాలు జిల్లా స్థాయిలో రెండు పతకాలు రాష్ట్రస్థాయిలో ఒక బంగారు పతకం నినాదాల రచన పోటీలో గెలుచుకోవడం

2008 నుండి 2012 వరకు మండల రిసోర్స్ పర్సన్ గా పనిచేస్తూ జిల్లాస్థాయిలో ఉపాధ్యాయులకు శిక్షణలు ఇవ్వడం జరిగింది.. 2013 నుండి APUTF మండల స్థాయి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిగా ప్రస్తుతం జిల్లాస్థాయిలో కోశాధికారిగా బాధ్యతలు నిర్వహించడం జరుగుతోంది. ప్రత్యేక అవసరాలు గల పిల్లల అభ్యున్నతిక ఈ రాష్ట్ర స్థాయిలో అనేక శిక్షణ తరగతులు మరియు వర్క్ షాపులలొ పాల్గొని వారికి పాఠ్యాంశాలు రచించడం జరిగింది

ఉపాధ్యాయులకు ఇన్కమ్ టాక్స్ షెడ్యూల్ మరియు ఈ ఫైలింగ్ అలాగే జీతభత్యాలకు సంబంధించిన సాఫ్ట్వేర్ ఉపయోగించి బిల్లులు ఉచితముగా చేసి ఇవ్వడం ఆనవాయితీ.

సాహితీపరమైన సేవా కార్యక్రమాలు

హరివిల్లు లలిత కళావేదిక చిత్తూరు సంస్థకు ఉపాధ్యక్షుడిగా ఉంటూ కవి సమ్మేళనాలు పుస్తక ఆవిష్కరణలు అవధాన కార్యక్రమాలు నిర్వహించడం

రచనలు మరియు ముద్రించిన పుస్తకాలు

2012 లో శ్రీ వివేకానంద విశ్వవిద్యాలయం , కోయంబత్తూర్ వారి సహకారంతో క్రీడాకృత్య మాలిక (అనువాద రచన వికలాంగులైన పిల్లల కొరకు) రచించడం జరిగింది

1.దేశమేగతిన బాగుపడునోయ్ 2. సమాజపు సమాధి 3. ఎందుకంటే ? మేం మనుషులం!! వచన కవిత్వం

4. పత్తిపాటి శతకరత్నావళి-1, 5. తెలుగు భాషోద్యమ శతకం 6.పత్తిపాటి శతక రత్నావళి -2, 7.నందమూరి శతకం

మొత్తం 12,000 పుస్తకాలు ఇప్పటివరకు ముద్రించి ఉచితముగా విద్యార్థులకు , ఉపాధ్యాయులకు, గ్రంథాలయాలకు అందజేయడమైనది.

ఏ ఏడాది ఏ పుస్తకం?

2016 దేశమేగతినబాగుపడునోయ్ శ్రీ విఠపు బాలసుబ్రమణ్యం గారు MLC, శ్రీ ఎండపల్లి శ్రీనివాసులు రెడ్డి గారు MLC మొదటి 4 పుస్తకాల కి ముందుమాట రాశారు

2017 సమాజపు సమాధి( శ్రీవల్లేరు హరి నాయుడు గారు , చలంకోట బురుజు మునస్వామి గారు ముందుమాట రాశారు

2018 ఎందుకంటే ? మేము మనుషులం!! శ్రీమతి వడ్లపట్ల శ్యామలమ్మ గారు ముందుమాట రాశారు

2019 పత్తిపాటి శతక రత్నావళి ద్విశతకం మొదటి భాగం శ్రీ గుడివాడ అన్నయ్య నాయుడు గారు పద్య కవి విశ్రాంత ఆంధ్ర ఉపన్యాసకులు , రాధశ్రీ గారు , శ్రీ విశ్వేశ్వర్ నాయుడు గారు డిప్యూటీ కలెక్టర్ ముందుమాట రాశారు

2020 తెలుగు భాషోద్యమ శతకం మాజీ మంత్రివర్యులు శ్రీమతి గల్లా అరుణ కుమారి గారు, శ్రీ పొట్లూరి హరికృష్ణ గారు, కోదండ రామయ్య గారు ముందుమాట రాశారు

2022 పత్తిపాటి శతకరత్నావళి ద్విశతకం రెండవ భాగం శ్రీ వల్లేరి హరి నాయుడు గారు ముందుమాట రాశారు

2023 నందమూరి శతకం

మాన్యశ్రీ నారా చంద్రబాబునాయుడు గారు ముందుమాట రాశారు అలాగే 2023 సంక్రాంతి రోజున ఆవిష్కరణ చేశారు

2019 లో నాకు శతకాలు రాయాలని ఆసక్తి కలిగింది ముందుగా చందశ్చక్రవర్తి శ్రీ చలంకోట బురుజు మునస్వామి గారు నాకు సూచనలు ఇచ్చారు

శ్రీ వల్లేరి హరి నాయుడు గారు ఇప్పటివరకు నన్ను నడిపిస్తున్న శక్తిగా నిలిచారు

2022 ఆగస్టు నెలలో , తెలుగు కూటమి కోదండ రామయ్య గారు ఆహ్వానం మేరకు , తెలుగు రాష్ట్రాల్లో ఒక శక్తివంతమైన, దిశనిర్దేశం ఇచ్చే ఒక సంస్థ పెట్ట బోతున్నాము, అని శివ కిరణ్ గారు ఆహ్వానించి దానికి గౌరవ అధ్యక్షుడు గా ఉంటారా అని అడుగగా, దానికి అంగీకరించి, తెలుగు అధ్యాపకులకు ఒక ఆసరాగా ఉండాలని మొత్తం ఇరు రాష్ట్రాల్లో ఎన్నో కార్యక్రమాలు చేసి , సంస్థ బలోపేతం అయ్యే రీతిలో ఇప్పుడు కూడా పనిచేస్తున్నారు.